క్లుప్తంగా

విశేష పుష్పాలంకరణలో భక్తాంజనేయస్వామి



సత్తెనపల్లి: పట్టణంలోని మహా రాష్ట్ర వీధిలో గల శ్రీ భక్తాంజనేయ స్వామి దేవ స్థానంలో మూడవ రోజు ఆదివారం హను మజ్జయంతి ఉత్సవాలు వైభ వంగా నిర్వహిం చారు. స్వామి వారికి పూలంగి సేవ చేశారు. భక్త సంగీత కార్యక్రమం నిర్వ హించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. భక్త లకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ప్రధాన సెంటర్లు నిర్మానుష్యం..



క్రోసూరు: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆదివారం నుంచి ఎన్నికల కౌంటింగ్ ముగి సిన అనంతరం 5వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో 144 సెక్షన్ అమలలో ఉంటుందని ఎస్ఐ ఎం.షఫీ తెలిపారు. ముగ్గురికి మించి రోడ్ల మీద గుమికూడదని, అల్లర్లకు పాల్ప డితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. విజయోత్సవ సంబరాలు, ర్యాలీలు, బాణ సంచా పేల్చడం పూర్తిగా నిషిద్ధమని స్పష్టం చేశారు. తిరిగి ఆదేశాలు వచ్చే వరకు దుకాణాలు, వ్యాపార సంస్థలు మూసివేయాల న్నారు. దీంతో క్రోసూరు ప్రధాన రహదారి నిర్మానుష్యంగా మారింది. పోలీసుల మైకు ప్రచారంతో పాటు పలు కూడల్లో ఉదయం నుంచే పోలీసులు గస్తీ నిర్వహించారు.

కంకర రాళ్లు, కర్రలు లేకుండా చర్యలు తీసుకోవాలి

నరసరావుపేట రూరల్: గ్రామాల్లో బహిరంగ ప్రాంతాల్లో కంకరరాళ్లు, కర్రలు లేకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శు లకు ఈఓపీఆర్డీ కేవీ ప్రసాద్ సూచించారు. పెట్లూరివారిపాలెంలో ఆదివారం ఆయన పర్య టించారు. గ్రామంలో ఇళ్ల నిర్మాణం చేపట్టే ప్రదేశాలను సందర్శించి గృహ యజమాను లకు పలు సూచనలు చేశారు. గృహ నిర్మా ణాల వద్ద కంకరరాళ్లు, కర్రలు అందుబాటులో లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏమైన ఘర్షణలు జరిగితే సంబంధిత గృహ యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కంకర రాళ్లు, కర్రలు రోడ్ల వెం ట లేకుండా చర్యలు తీసుకోవాలని పం చాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

ఇంటి పిట్టగోడపై పడిన పిడుగు

యడ్లపాడు: మండలంలోని ఉన్నవ గ్రామంలో ఓ ఇంటిపై పిట్ట గోడపై పిడుగు పడింది. గ్రామంలోని సంగం డెయిరీ పాల సేకరణ కేం ద్రం వద్ద ఉన్న గళ్లా శ్రీనివాసరావు పక్క ఇం టిపై పిట్టగోడపై ఆదివారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో పిడుగు పడటంతో పాక్షికంగా దెబ్బతింది.

92 శాతం పింఛన్ల పంపిణీ



నాదెండ్ల: మండలంలోని 16 సచివాల యాల పరిధిలో వైఎస్సార్ పెన్షన్ కానుక – సామాజిక భద్రత పింఛన్లు ఆదివారం సచి వాలయ సిబ్బంది పంపిణీ చేశారు. మం డల పరిధిలో 9,659 మంది లబ్ధిదారులకు గాను రూ.2,86,49,000 నగదు పంపిణీ చేయాల్సి ఉండగా, ఇందులో 2,440 మం దికి పెన్షన్ నగదు వారి బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్లు తెలిపారు. మిగిలిన 7,219 మందికి సచివాలయ సిబ్బంది శనివారం నుంచి పంపిణీ చేస్తున్నారు. సుమారు 92 శాతం పైగా పంపిణీ పూర్తి చేసినట్లు ఎం పీడీఓ షేక్ జాకీర్‌హుస్సేన్ తెలిపారు.

విశేష అలంకరణలో ప్రసన్నాంజనేయస్వామి

పిడుగురాళ్ల : హనుమజ్జయంతి పురస్కరిం చుకొని పట్టణంలోని మార్కెట్ యార్డు వద్ద వేంచేసియున్న ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రసన్నాం జనేయస్వామికి ఆలయ పూజారులు విశేష అలంకరణ నిర్వహించారు. భక్తులు విశేషం గా స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలను అం దించారు.

అందరి దృష్టి లెక్కింపు పైనే..!

- సత్తెనపల్లి ఓటర్లు 2,42,047
- పోలైన ఓట్లు 2,10,500
- పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు 2,555
- 20 రౌండ్లతో తేలనున్న ఫలితం
- కట్టావారిపాలెం 1వ పోలింగ్ బూత్‌తో లెక్కింపు ఆరంభం
- 20వ రౌండ్ రంగా కాలనీ 274వ పోలింగ్ బూత్‌తో ముగింపు



సత్తెనపల్లి పట్టణంలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు(ఫైల్)

సత్తెనపల్లి: రసవత్తరంగా సాగిన సార్వత్రిక ఎన్ని కల్లో సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఫలితాల పట్ల ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థుల మధ్య నువ్వా నేనా అన్నట్లు పోటీ కొనసాగడంతో ఏ ఇద్దరు కలి సినా ఫలితం పైనే చర్చ జరుగుతోంది. ఈ ఉత్కం ఠకు ఇంకొక్క రోజులో తెరపడనుంది. సత్తెనపల్లి నియోజకవర్గంలో పోలింగ్ 86.97 శాతం నమోదైం ది. నరసరావుపేట సమీపంలోని కాకాని జేఎ న్‌టీయూ కళాశాలలో కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఓట్ల లెక్కింపునకు సత్తెనపల్లి ఆర్డీ వో, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వి.మురళీకృ ష్ణ పర్యవేక్షణలో 14 టేబుళ్లను ఏర్పాటు చేశారు.

మొత్తం 20 రౌండ్లలో సత్తెనపల్లి అసెంబ్లీ నియో జకవర్గ ఓట్ల లెక్కింపు జరుగుతుందని అధికా రులు చెబుతున్నారు. ఫలితాలు వెలువడే సమ యంలో ఎటువంటి గొడవలకు తావులేకుండా గట్టి భద్రత ఏర్పాటు చేశారు. అల్లర్లు జరిగే అవ కాశం ఉన్న సమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు నిఘా ఉంచారు.

కౌంటింగ్ ప్రక్రియ ఇలా..

సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంల లెక్కింపునకు 14 టేబుళ్లు ఏర్పాటు చేశారు. వీటితో పాటు మరో రెండు టేబుళ్లు పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ లెక్కించేందుకు ఏర్పాటు చేయగా మరో టేబుల్ ఎన్నికల అధికారి కోసం ఏర్పాటు చేశారు. ఒక్కో కౌంటింగ్ టేబుల్ వద్ద ముగ్గురు చొప్పున 14 టేబుళ్లు వద్ద 42 మంది, ఆర్వో టేబుల్ వద్ద మరో ముగ్గురు, పోస్టల్ బ్యాలెట్ టేబుళ్ల వద్ద ఆరుగురు సిబ్బంది ఉం టారు. పార్లమెంట్ కౌంటింగ్ హాలులో కూడా 14 టేబుళ్లు ఏర్పాటు చేశారు.

ముందుగా పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపు...

నియోజకవర్గంలో ఉద్యోగులకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్లు 1,926 ఉన్నాయి. ఇవి కాక ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు 288 మంది వెరశి 2,214 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరు కాక 85 ఏళ్లు పైబడిన వృద్ధులు, పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకోలేని దివ్యాంగులు 255 మంది హోం ఓటింగ్ సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. సర్వీస్ ఓటర్లు 281 మంది ఉండగా ఇప్పటి వరకు 75 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరికి ఈ నెల 4వ తేదీ ఉదయం 7:59 గంటల వరకు ఓటు హక్కు వినియోగానికి అవకాశం ఉంది. ఇప్పటి వరకు మొత్తం 2,555 మంది పోస్టల్ ఓట్లు వినియోగించు కున్నారు. ఆర్వో వద్ద ఏర్పాటు చేసిన ఒకటో నంబరు టేబుల్ వద్దనే ముందుగా వీటిని లెక్కిస్తారు. వీటి కోసం ప్రత్యేక సమయం వెచ్చించకుండా రౌండ్లు ప్రారంభిస్తే పర్వాలేదు. లేకుంటే పోస్టల్ బ్యాలెట్ల తర్వాతనే రౌండ్లు మొదలు పెడితే ఫలితం మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది.

20 రౌండ్లలో ఫలితాలు

నియోజకవర్గంలో మొత్తం 274 పోలింగ్ కేం ద్రాలు ఉన్నాయి. ఒక్కో రౌండ్‌కు 14 పోలింగ్ కేంద్రాలు చొప్పున ఓట్లు లెక్కిస్తారు. ఈ విధం గా 19 రౌండ్లు పూర్తయిన తర్వాత అదనంగా ఉన్న మరో 8 పోలింగ్ కేంద్రాల ఓట్లను మరో రౌండ్‌లో లెక్కిస్తారు. అసెంబ్లీకి సంబంధించి ఉదయం 8:30 గంటలకు ఒక రౌండ్‌లో 14 పోలింగ్ స్టేషన్ల ఈవీఎంలు, వీవీ ప్యాట్లు లెక్కిం పు ప్రారంభిస్తారు. తొలి రౌండు ఫలితం 9 గం టలకు వెల్లడిస్తారు. అనంతరం ప్రతి 20 నిమిషాలకు ఒక రౌండ్ చొప్పున లెక్కిస్తారు. ఈ విధంగా మొత్తం రౌండ్లు పూర్తవడానికి సాయం త్రం 5 నుంచి 6 గంటల వరకు పడుతుందని అధికారులు చెబుతున్నారు. సాంకేతిక సమస్యలు ఎదురైతే మరో గంట లేదా రెండు గంటలు ఆలస్యమవుతుందని చెప్తున్నారు.

ఫలితాలు ఇలా..

నియోజకవర్గంలో తొలి రౌండులో సత్తెనపల్లి రూరల్ మండలం కట్టావారిపాలెం 1వ పోలింగ్ బూత్‌తో లెక్కింపు ఆరంభమై... 20వ రౌండ్ సత్తె నపల్లి పట్టణంలోని రంగా కాలనీ 274వ పోలింగ్ బూత్‌తో కౌంటింగ్ ముగుస్తుంది. మొదటి రౌండు 1–14, రెండవ రౌండ్ 15–28, మూడో రౌండ్ 29–42, నాలుగవ రౌండ్ 43–56, ఐదవ రౌండ్ 57–70, ఆరో రౌండు 71–84, ఏడవ రౌండ్ 85–98, ఎనిమిదవ రౌండ్ 99–112, తొమ్మిదవ రౌండ్ 113–126, 10వ రౌండ్ 127–140, 11వ రౌండ్ 141–154, 12వ రౌండ్ 155–168, 13వ రౌండ్ 169–182, 14వ రౌండ్ 183–196, 15వ రౌండ్ 197–210, 16వ రౌండ్ 211–224, 17వ రౌండ్ 225–238, 18వ రౌండ్ 239–252, 19వ రౌండ్ 253–266, 20వ రౌండ్ 267–274..పోలిం గ్ బూత్‌ల ఓట్లు లెక్కిస్తారు.

ఉల్లాసం.. ఆరోగ్యం

- ఈత కొట్టడం వల్ల ఎన్నో ప్రయోజనాలు
- ఆరోగ్యం పదిలంగా.. ఒత్తిడికి దూరంగా..
- విద్య, ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యం
- సత్తెనపల్లి పట్టణంలో అందుబాటులో స్విమ్మింగ్ పూల్



పెద్దల స్విమ్మింగ్ పూల్‌లో ఇలా..

సత్తెనపల్లి: వేసవిలో ఉష్ణ తాపాన్ని తగ్గించుకోవడా నికి కొందరు ఈత కొడుతూ ఉపశమనం పొందు తుంటారు. మరికొందరు సరదాగా ఈత కొట్ట డానికి ఇష్టపడుతుంటారు. అయితే ఈత కొట్టడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అం టున్నారు వైద్య నిపుణులు. ముఖ్యంగా ఒత్తిడి నుం చి దూరం కావడానికి, కండరాలు బలోపేతానికి, బరువు తగ్గడానికి ఎంతగానో దోహద పడుతుం దని చెబుతున్నారు. రక్త ప్రసరణ బాగా జరిగి గుండె పనితీరును మెరుగు పరుస్తుంది. శరీరాన్ని ఉత్తేజపరచి ఉల్లాసంగా ఉండేందుకు ఉపయోగప డుతుంది. స్విమ్మింగ్‌లో ప్రతిభ కనబరిస్తే స్పోర్ట్స్ కోటాలో విద్య, ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యత ఉంటుంది.

- ఈత శరీరంలో ఉన్న ప్రతి కండరం కదులుతూ ఉత్తేజ పరుస్తుంది. ప్రతి ఒక్క కీలు చక్కగా పనిచేస్తూ ఎలాంటి ఇబ్బందికి గురికాకుండా ఆరోగ్యంగా ఉంటుంది. మైదానాల్లో ఆడే ఆటల కన్నా ఈత కొట్టేటప్పుడు ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి. ఈత కొట్టే సమయంలో పీల్చిన గాలి ఊపిరితిత్తులు స్వచ్ఛమైన ప్రాణవాయువుగా మార్చి మన శరీర భాగాలకు సరఫరా అయ్యేలా చేస్తుంది. నిత్య జీవితంలో మనం ఉత్సాహంగా పనులు చేయడానికి ఎంతో దోహదపడుతుంది.
- స్విమ్మింగ్ లో ప్రతిభ కనబరిస్తే విద్య, ఉద్యోగాల నియామకాల్లో ప్రాధాన్యం ఉంటుంది. స్విమ్మిం గ్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించిన విద్యార్థులకు నీట్, ఇంజినీరింగ్, డిగ్రీ విద్యలో ప్రాధాన్యం ఉంటుంది. ఉద్యోగ నియామకాల్లో జీవో నెంబర్ 74 ప్రకారం రెండు శాతం రిజర్వేషన్ ఉంటుంది.
- వల్ల కీళ్ల నొప్పులు, హృద్రోగ నియంత్రణ, రక్త పోటు, చక్కెర వ్యాధి అదుపులో ఉంచేందుకు ఈత ఒక దివ్య ఔషధంగా పని చేస్తోంది. ఏవైనా కొన్ని శస్త్ర చికిత్సలు జరిగినప్పుడు రిహేబిలిటేషన్‌కు ఈత కొట్టాలని వైద్యులు సూచిస్తారు. ఈత నేర్చుకో వడం వల్ల నీటి ప్రమాదాల నుంచి మనల్ని మనం రక్షించుకోవచ్చు. స్విమ్మింగ్ జీవితాంతం కొనసా గించగల ఆరోగ్యకరమైన చర్య.
- వేసవి తాపం తీర్చుకునేందుకు చల్లటి మార్గం స్విమ్మింగ్. అయితే నిపుణుల పర్యవేక్షణలో ఈత నేర్చుకోవడం అన్ని విధాల శ్రేయస్కరం. పట్టణం లోని గుంటూరు రోడ్డులోని డాక్టర్ పీఎం రెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఇటీవల ఈత కొలను (స్విమ్మింగ్ పూల్‌ను)ప్రారంభించారు. దీంతో చిన్నారులు, యువత, మహిళలు, పెద్దలు ఈత నేర్చుకునేందుకు మక్కువ చూపిస్తున్నారు. ఉదయం 6 నుంచి 11.00 గంటల వరకు, సాయం త్రం 4 గంటల నుంచి 8:30 గంటల వరకు స్విమ్మింగ్ పూల్ నడుస్తుంది. స్విమ్మింగ్ పూల్స్‌లో రోజువారి, నెలవారీ ప్యాకేజీలతో ఆకట్టుకుం టున్నారు. ఇక్కడ రెండు స్విమ్మింగ్ పూల్స్ ఉన్నాయి. పిల్లలకు, పెద్దలకు వేర్వేరుగా కోచ్‌ల పర్యవేక్షణలో స్విమ్మింగ్‌లో శిక్షణ ఇస్తున్నారు. ఒక్కొక్కరికి గంటకు రూ. 150, నెలవారి ప్యాకేజీ అయితే రూ.2,500 నిర్ణయించారు.



పట్టణంలోని డాక్టర్ పీఎం రెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని కిడ్స్ స్విమ్మింగ్ పూల్‌లో కోచ్ పర్యవేక్షణలో స్విమ్మింగ్

రోజూ స్విమ్మింగ్‌లో శిక్షణ



నాకు ఎప్పటి నుంచో స్విమ్మింగ్ నేర్చుకోవాలని ఆశ ఉంది. కానీ స్థానికంగా స్విమ్మింగ్ పూల్ లేకపోవడంతో నేర్చుకోలేకపోయా. ప్రస్తుతం స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేయడంతో మా నాన్నతో కలిసి రోజు వస్తున్నా. ఈతలో శిక్షణ కూడా పొందుతున్నా.

–షేక్ నిహాస్, 6వ తరగతి, సత్తెనపల్లి

స్విమ్మింగ్ శిక్షణ బాగుంది



వేసవి సెలవులు వచ్చిన వెంటనే స్విమ్మింగ్ శిక్షణకు వస్తున్నా. ఇక్కడ స్విమ్మింగ్ పూల్ ఎంతో శుభ్రంగా ఉండటంతో పాటు చక్కగా శిక్షణ ఇస్తున్నారు. నేను స్విమ్మింగ్ బాగా చేయగలుగుతున్నా. పూర్తిస్థాయిలో శిక్షణ పొందాలని నిర్ణయిం చుకున్నా. క్రమం తప్పకుండా శిక్షణకు హాజరవుతున్నా.

–దర్శి హేమంత్, 8వ తరగతి, సత్తెనపల్లి

సెలవులు ఇచ్చినప్పటి నుంచి..



ఆటలు ఆడటం కంటే స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొట్టడం చాలా బాగుంది. పాఠ శాలలకు సెలవులు ఇచ్చిన నాటి నుంచి నేను స్విమ్మింగ్ శిక్షణకి వస్తున్నాను. స్విమ్మింగ్‌లో మెళకువలు నేర్పిస్తున్నారు. స్విమ్మింగ్ చేయడం వల్ల నిత్యం చాలా సంతోషంగా ఉంటుంది.

–మన్నెం అఖిల్, 9వ తరగతి, సత్తెనపల్లి

శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

ప్రత్యేక డీఎస్పీ లక్ష్మణరావు



పిన్నెల్లిలో పోలీస్ కవాతు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది

మాచవరం: ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవర్నీ ఉపేక్షించేది లేదని మండల స్పెషల్ డీఎస్పీ ఎం.లక్ష్మణ రావు హెచ్చరించారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక పోలీస్ బలగాలతో ఆదివారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో 144 సెక్షన్ అమల్లో ఉన్నం దున పోలీసుల విధులకు ప్రజలు సహకరించాల న్నారు. వ్యాపార సంస్థలు, దుకాణాలు, హోటళ్ల నిర్వ హణకు అనుమతులు లేవన్నారు. ప్రజలు గుంపు లుగా చేరితే బైండోవర్ కేసులు నమోదు చేస్తా మన్నారు. గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు, వాహ నాలు వస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు. ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. మండలానికి ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేసామన్నారు. పోలీ సులు విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని సూచించారు. కార్యక్రమంలో ఆక్టోపస్ ఎస్పీ నాగేంద్ర రావు, సీఐ శివన్నారాయణ, ఎస్ఐ దస్తగిరి, మాచవరం ఎస్ఐ అమీనుద్దీన్, ప్రత్యేక పోలీస్ బలగాల సిబ్బంది, పాల్గొన్నారు.

పకడ్బందీగా 144 సెక్షన్

నకరికల్లు: సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యం , ఎగ్జిట్ పోల్స్ విడుదల కావడంతో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా గ్రామాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. శనివారం నుంచి పోలీసులు గ్రామాల్లో తిరిగి దుకాణాలు, వ్యాపార సంస్థలు మూసివేయిం చారు. ప్రజలను కూడా రోడ్లపై తిరగనివ్వడం లేదు. దీంతో ప్రధాన రహదారితో పాటు రోడ్లన్నీ బోసిపోతు న్నాయి. వాహనాలు కూడా తక్కువగా తిరుగుతుండ డంతో కర్ఫ్యూ వాతావరణం తలపిస్తోంది. కరోనా కాలం గుర్తు చేస్తోంది. ఈ సందర్భంగా నకరికల్లు ఎస్ఐ పి.రాంబాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ మలికా గార్గ్ ఆదేశాల మేరకు 144 సెక్షన్‌ను కఠినంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.

నాటు సారా స్వాధీనం

నకరికల్లు: మండలంలోని చేజర్ల గ్రామంలో తరలి స్తున్న నాటు సారాను స్వాధీనం చేసుకుని, నింది తుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ పి.రాం బాబు ఆదివారం తెలిపారు. గ్రామంలో నాటు సారా విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. బాణావత్ రామకృష్ణ నాయక్, నందినాయక్, బాణావత్ శివానాయక్, బాణావత్ శంకర్‌నాయక్ కలసి నాటుసారా తీసుకెళ్తుండగా.. అదుపులోకి తీసుకునేందుకు గట్టి ప్రయత్నం చేసినట్లు తెలి పారు. వారిలో బాణావత్ రామకృష్ణా నాయక్‌ను అదుపులోకి తీసుకోగా మిగిలిన ముగ్గురు పరారై నట్లు పేర్కొన్నారు. అతని వద్ద ఉన్న 30 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

దారిదోపిడీ కేసులో ఇద్దరి అరెస్ట్

నరసరావుపేట టౌన్: దారి దోపిడీ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు వన్‌టౌన్ సీఐ సీహెచ్.కృ ష్ణారెడ్డి ఆదివారం తెలిపారు. పమిడిపాడు గ్రామానికి చెందిన వల్లెపు శివ తాపీ మేస్త్రీగా పనిచేస్తుంటాడు. పనుల నిమిత్తం బెంగళూరు వెళ్లి గత నెల 20వ తేదీ తెల్లవారు జామున నరసరావుపేటకు రైల్లో వచ్చాడు. స్టేషన్ నుంచి కోట సెంటర్‌కు నడిచి వెళ్తుండగా మార్గ మధ్యంలో గాంధీ పార్కు వద్ద గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు కత్తితో బెదిరించి అతని వద్ద నుంచి నగదు, సెల్‌ఫోన్ అపహరించుకు వెళ్లారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసుల కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. సమీపంలోని చెప్పుల దుకాణం వద్ద లభించిన సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితులు కొండల రావుపేటకు చెందిన జాజం సంతోష్ కుమార్, వరవక ట్టకు చెందిన షేక్ జమీర్ మీరావలి పాత నేరస్తులుగా గుర్తించారు. దీంతో వారిద్దరినీ అదుపులోకి తీసుకొని విచారించగా నేరం వారే చేసినట్లు అంగీకరించారని తెలిపారు. దోచుకున్న సొత్తును పోలీసులకు అప్పగిం చారు. నిందితులిద్దరిని అరెస్ట్ చేసి, కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు.

కట్టుదిట్టం



పట్టణంలోని గడియార స్తంభం సెంటర్‌లో మూతబడిన దుకాణాలు



సత్తెనపల్లిలో సిద్ధంగా సాయుధ బలగాలు

- ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కఠినంగా 144 సెక్షన్ అమలు
- పట్టణంలో పూర్తిస్థాయిలో ముతబడిన దుకాణాలు
- నిత్యావసరాలు మినహా మిగిలిన విక్రయాలు బంద్
- ఫలితాల మరుసటి రోజూ నిబంధనలు అమలు
- అల్లర్లకు ఆస్కారం లేకుండా పోలీసు పహారా

సత్తెనపల్లి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గత నెల 13న జిల్లాలో జరిగిన అల్లర్లు, గొడవలు విధ్వంసా లను దృష్టిలో పెట్టుకొని పల్నాడు జిల్లా ఎస్పీ మలికా గార్గ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు. మంగళవారం నిర్వహించనున్న సార్వ త్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పెద్ద ఎత్తున బలగాలను దించారు. ఇప్పటికే మాక్ డ్రిల్, ఫ్లాగ్ మార్చ్, కార్డన్ సెర్చ్ వంటి కార్యక్రమాలను నిర్వ హించి, ప్రజల్లో అవగాహన కల్పించి, ధైర్యం నిం పారు. ఎన్నికలకు సంబంధించిన కేసుల్లో ఇరు క్కుంటే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఎదు ర్కోవాల్సి ఉంటుందో వివరించారు. ఎన్నికల కేసుల కారణంగా భవిష్యత్తులో తమ బిడ్డలు ఉద్యోగ అవకాశాల్లో కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. వాటిపై అవగాహన కల్పించి ఎలాంటి అల్లర్లు, గొడవలు జరగకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. దీనిలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా 144 సెక్షన్ ఉన్నందున ముగ్గురుకి మించి గుమ్మికూడి ఉండటానికి వీల్లేదని హెచ్చరించారు.

పూర్తిగా వ్యాపార దుకాణాలు క్లోజ్..

వ్యాపార దుకాణాలు తెరిస్తే 144 సెక్షన్ పూర్తిస్థాయిలో అమలు కాదని భావించి ఆదివారం నుంచి కౌంటింగ్ మరుసటి రోజు వరకు నాలుగు రోజుల పాటు దుకా ణాలను పూర్తిస్థాయిలో మూసివేయాలని హెచ్చరికలు జారీ చేశారు. కేవలం పాలు, పెరుగు, కూరగాయలు, అత్యవసర మెడికల్ దుకాణాలు మినహా మిగిలిన దుకాణాలు ఏవి తెరిచినా చట్టపరమైన కేసులు నమోదు చేయనున్నారు. అత్యవసర దుకాణాల వద్ద కూడా ఒక్కొక్కరుగా వచ్చి కొనుగోలు చేసి వెంటనే వెళ్లిపోవాలని, ఆ దుకాణాలు వద్ద ముగ్గురు అంతకు మించి గుమి కూడితే దుకాణ దారులపై కూడా చర్యలు చేపడుతామని హెచ్చరించారు. దీంతో డివి జన్ కేంద్రమైన సత్తెనపల్లిలో ఆదివారం దుకాణాలు పూర్తిస్థాయిలో మూతపడ్డాయి. పట్టణ సీఐ పోలూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణ ఎస్ఐలు ఎం.సం ధ్యారాణి, ఎం. సత్యనారాయణ సిబ్బందితో కలిసి పట్టణమంతా పర్యవేక్షణ చేస్తున్నారు. ఎక్కడైనా దుకా ణాలు తెరిచినట్లు కనిపిస్తే వెంటనే వారిపై చట్టపర మైన చర్యలు తీసుకునేందుకు.. కేసులు నమోదుకు కూడా వెనుకాడటం లేదు.

సంయమనం పాటించాలి..

ఈ నెల 4న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సంద ర్భంగా ఫలితం ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా వచ్చినా ప్రజా తీర్పును గౌరవించి ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని, విజయోత్సవాలు, ర్యాలీలు, బాణ సంచా కాల్చడం, రాజకీయ పార్టీ కార్యాలయాల వద్ద గుమికూడటం నిషేధమని పోలీసులు ప్రకటించారు. అంతేగాక పోలీసులు పర్యవేక్షణ కూడా పెరగడంతో ఎక్కడికక్కడ ఇళ్ల నుంచి బయటకు రాకుండా ఉండే పరిస్థితి నెలకొం ది. రాజకీయ పార్టీ కార్యాలయాలు, ప్రధాన కూడ ళ్లలో ప్రత్యేకంగా పోలీసులను కేటాయించి ఆ ప్రాం తాలను నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారు. కౌంటింగ్ అనంతరం కూడా రెండు రోజుల పాటు సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

ఆర్వో వరదా సుబ్బారావు

వినుకొండ(నూజెండ్ల): కౌంటింగ్‌లో ఎన్నికల నిబం ధనలు పాటించాలని ఆర్వో వరదా సుబ్బారావు పేర్కొన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఎన్నికల అధికారులు, కౌంటింగ్ ఏజెంట్ల సమా వేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో సుబ్బారావు మాట్లాడుతూ జూన్ 4న కౌం టింగ్ ప్రక్రియ గురించి ఐదు మండలాల రెవెన్యూ, పోలీసులతో పాటు కౌంటింగ్ ఏజెంట్లకు సలహాలు, సూచనలు చేసినట్లు చెప్పారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఏజెంట్లు, అధికారులు నడు చుకోవాలని, కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అలజడులు సృష్టించినా.. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినా బయటకు పంపివేయడం జరుగుతుం దని తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు మద్యం తాగి కౌంటింగ్ కేంద్రాలకు రాకూడదని, నిబంధనలు పాటించి అధికారులకు సహకరిం చాలని సూచించారు.

కౌంటింగ్ కేంద్రంలో వివాదాలకు దిగితే చర్యలు

ఆర్వో నారదముని

చిలకలూరిపేట: కౌంటింగ్ కేంద్రంలో ఎలాంటి వివాదాలకు తావు ఇవ్వరాదని, గొడవలకు దిగితే కఠిన చర్యలు తప్పవని రిటర్నింగ్ అధికారి బి.నార దముని హెచ్చరించారు. చిలకలూరిపేట తహసీ ల్దార్ కార్యాలయంలో ఎన్నికల కౌంటింగ్ ఏజెం ట్లతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రంలో గొడవలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసి నట్లు వివరించారు. నియోజకవర్గానికి ఒక సీని యర్ పోలీసు అధికారితో పాటు, మఫ్టీలో పోలీసు సిబ్బంది ఉంటారని పేర్కొన్నారు. ఎవరైనా ఏజెం ట్లు గొడవకు దిగితే అలాంటి వారిని కౌంటింగ్ కేం ద్రం నుంచి బయటకు పంపటం జరుగుతుందని హెచ్చరించారు. నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపునకు రెండు టేబుళ్లు, ఈవీ ఎంల లెక్కింపునకు 14 టేబుళ్లు వెరసి మొత్తం 16 టేబుళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు, ఇండిపెండెంట్లు, కౌం టింగ్ ఏజెంట్లు ప్రశాంతంగా కౌంటింగ్ ప్రక్రియ కొనసాగేందుకు సహకరించాలని కోరారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

నాదెండ్ల: తెలంగాణ నారాయణపేట జిల్లా మత్కల్ ఇరిగేషన్ ఏఈగా పనిచేస్తున్న ఐన వోలు నాగశివ జన్మది నాన్ని పురస్కరించుకుని శనివారం గణపవరం లోని తులసీవనం వృ ద్ధాశ్రమంలో అన్న దానం నిర్వహించారు. ఆశ్రమంలోని వృద్ధులు, పేదలకు రెండు పూటలా భోజన సౌక ర్యాన్ని ఏర్పాటు చేశారు.